- 10-15 రోజుల వ్యవధిలో మొక్కలపై పిచికారీ చేసుకోవాలి.
- జీవ క్రిమిసంహారక మందుగా డికంపోజర్ పనిచేస్తుంది. 1:3 (వేస్ట్ డికంపోజర్ : నీరు) నిష్పత్తిలో పంటలపై పిచికారీ చేసి చీడ పీడలను నివారించవచ్చు. నేల నుండి మొక్కలపై వచ్చే తెగుళ్ళను మరియు అనేక చీడపీడలను వేస్ట్ డికంపోజర్ నిర్మూలిస్తుంది.

### కోత అనంతరం వ్యర్థాలు కుళ్ళడానికి

- వరి, ప్రత్తి, చెరకు, అపరాల కోత అనంతరం నీటిని పెట్టి, వేస్ట్ డికంపోజర్ ద్రావణాన్ని సాగునీటి ద్వారా అందిస్తే కొద్ది రోజులకే పంట వ్యర్థాలు కంపోస్టుగా మారతాయి.

### బిందుసేద్యం (డ్రిప్ ఇరిగేషన్)

- ఎకరం పొలంలో డ్రిప్ ఇరిగేషన్‌కు 200 లీటర్ల వేస్ట్ డికంపోజర్ ద్రావణం సరిపోతుంది.

### విత్తన శుద్ధిలో

- వేస్ట్ డికంపోజర్ ద్రావణాన్ని విత్తనాలపై సమానంగా చల్లుకోవాలి. విత్తనాలను 30 నిముషాల పాటు నీడలో ఆరబెట్టిన తరువాత విత్తుకోవచ్చు.

**వేస్ట్ డికంపోజర్ లభించు చిరునామా**

**ప్రో-గ్రీన్ బయోటెక్, 4వ అంతస్తు, బాబూఖాన్ ఎస్టేట్,**
**లాల్‌బహదూర్ స్టేడియం దగ్గర, హైదరాబాద్**

**ఫోన్: 040 - 23235858, 78937 98555**

అతి తక్కువ ఖర్చుతో (కేవలం బెల్లం ఖర్చుతోనే) నేల ఆరోగ్యాన్ని కాపాడటం, సేంద్రియ కర్బనాన్ని పెంపొదించడం, చీడపీడల నివారణకు ఉపయోగపడుతూ బహుళ ప్రయోజన కారిణిగా ఈ వేస్ట్ డికంపోజర్ బహుళ ప్రాచుర్యం పొందింది. వ్యర్థాలను కుళ్ళింపజేస్తూ, జీవకీటకనాశనిగా, శిలీంధ్రనాశనిగా రైతులపాలిట వరంగా 'వేస్ట్ డికంపోజర్' నిలిచిందని చెప్పడంలో సందేహం లేదు.


**డా॥ వి.ఎస్.జి.ఆర్. నాయుడు,** ప్రధాన శాస్త్రవేత్త & హెడ్, కె.వి.కె., కలవచర్ల
**జె.వి.ఆర్. సత్యవాణి,** ముఖ్య సాంకేతిక అధికారి, కె.వి.కె., కలవచర్ల
**డా॥ డి. దామోదర్ రెడ్డి,** డైరెక్టర్, ఐ.సి.ఎ.ఆర్.-సి.టి.ఆర్.ఐ., రాజమండ్రి

**కృషి విజ్ఞాన కేంద్రము**
కలవచర్ల, రాజానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్


కరపత్రము

# వేస్ట్ డికంపోజర్ (వ్యర్థ విచ్ఛేదకం)





## కృషి విజ్ఞాన కేంద్రము

కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ
(భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి)
కలవచర్ల - 533 297, రాజానగరం మండలం
తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

ICAR

డిసెంబర్ 2018

# వేస్ట్ డికంపోజర్ (వ్యర్థ విచ్ఛేదకం)

సుస్థిరమైన వ్యవసాయానికి నేల ఆరోగ్యం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. సారవంతమైన నేలలు రైతు ఆర్థిక ప్రగతికి మూలం కాగా, భూసారాన్ని పరిరక్షించుకోవడానికి సక్రమమైన యాజమాన్యం విధిగా చేపట్టాలి. ఇటీవల కాలంలో నీటి కాలుష్యం, వాయు కాలుష్యం, రసాయన కాలుష్యం విపరీతంగా పెరగడం, సేంద్రియ వ్యవసాయం మరియు ప్రకృతి వ్యవసాయంపై రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణలో సేంద్రియ ఎరువులకు ప్రత్యామ్నాయంగా 'వేస్ట్ డికంపోజర్' (వ్యర్థ విచ్ఛేదకం) రైతులకు అందుబాటులోకి వచ్చింది.

## వేస్ట్ డికంపోజర్ - బహుళ ప్రయోజనకారి

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్‌లోని జాతీయ సేంద్రియ వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్తలు 11 ఏళ్ళ పరిశోధన ఫలితంగా దేశీయ ఆవుపేడ నుండి ప్రయోజనకరమైన 3 అతి సూక్ష్మజీవులను గుర్తించి, వాటి స్వయంవృద్ధి విధానాన్ని క్రమబద్ధీకరించి వేస్ట్ డికంపోజర్ రూపంలో అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ సూక్ష్మజీవులు నేలలో స్వయంగా వృద్ధి చెందుతూ ఇతర ప్రయోజనకారి సూక్ష్మజీవుల వృద్ధికి కూడా తోడ్పడుతూ భూసారం పెంచడానికి దోహదపడతాయి. వేస్ట్ డికంపోజర్‌ను క్రమంగా వాడుతూ ఉంటే నేల ఆరోగ్యం మెరుగుపడి, వానపాములు, సూక్ష్మజీవుల సంఖ్య పెరుగుతుంది. సేంద్రియ కర్బన శాతం పెరగడమే కాకుండా, నేల ఉదజని సూచిక స్థిరపడుతుంది. అంతేకాకుండా రసాయన ఎరువులు, రసాయన క్రిమిసంహారక మందుల వాడకం తగ్గించుకోవచ్చు.

**కల్చర్ తయారీ:** జాతీయ సేంద్రియ వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్తలు 'వేస్ట్ డికంపోజర్' మదర్ కల్చర్‌ను చిన్న సీసాలో కేవలం రూ. 20/- ధరకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ మదర్ కల్చర్ నుండి 200 లీటర్ల ద్రావణాన్ని ఈ విధంగా తయారు చేయవచ్చు.

- 200 లీటర్ల నీరు పట్టే ప్లాస్టిక్ డ్రమ్ము లేదా పి.వి.సితో తయారైన పాత్ర లేదా మట్టి/ సిమెంటు తొట్టెను ఎంపిక చేసుకోవాలి.
- ఇనుము లేదా మెటల్‌తో చేసిన పాత్రలు వాడరాదు.
- ప్లాస్టిక్ డ్రమ్ములో 200 లీటర్ల నీటిని పోసి, దీనిలో 2 కిలోల బెల్లం పొడిని కలిపి పూర్తిగా కరిగేలా చూడాలి.
- ఈ బెల్లం ద్రావణానికి సీసాలో వున్న వేస్ట్ డికంపోజర్ మదర్ కల్చర్‌ని కలపగానే లేత పసుపురంగులోకి మారుతుంది. వెంటనే కొయ్య/చెక్క/ప్లాస్టిక్ గొట్టంతో క్రమ దిశలో కలపాలి.
- మొదటి రోజు నుండి ఐదవ రోజు వరకు ప్రొద్దున ఒకసారి సాయంత్రం ఒకసారి క్రమ దిశలో కలుపుతూ వుంటే రంగు మారుతూ నురుగ, పులిసిన వాసన రావడం గమనిస్తాం.
- వేస్ట్ డికంపోజర్ ద్రావణం తయారైనపుడు చివరి రోజున తెల్లని తెట్టులా తేలుతుంది.

## రైతులే వేస్ట్ డికంపోజర్ ద్రావణాన్ని తయారు చేసుకోవడం



- వేస్ట్ డికంపోజర్ సీసాలు అందుబాటులో లేనప్పుడు తోటి రైతుల దగ్గర ఉన్న మదర్ కల్చర్ నుండి తయారు చేసిన ద్రావణం నుండి 20 లీటర్లు తీసుకోవాలి.
- 180 లీటర్ల నీటిలో 2 కిలోల బెల్లం పొడి కలిపిన మిశ్రమ ద్రావణంలో మదర్ కల్చర్ నుండి తెచ్చిన 20 లీటర్ల ద్రావణాన్ని కలిపి క్రమ దిశలో కలపాలి. 5 రోజులకు మరల 200 లీటర్ల వేస్ట్ డికంపోజర్ ద్రావణం తయారవుతుంది.
- వేస్ట్ డికంపోజర్ మదర్ కల్చర్‌తో తయారు చేసిన ద్రావణం నుండి 10 లీటర్లు తీసుకుంటే దానికి 9 రెట్లు నీరు కలుపుకుని (90 లీటర్లు) ఒక కిలో బెల్లం పొడిని కలిపి తయారు చేయవచ్చు.
- ఈ విధంగా ఎప్పటికప్పుడు వేస్ట్ డికంపోజర్ ద్రావణాన్ని రైతు స్థాయిలో తయారు చేసుకోవచ్చు.

## వేస్ట్ డికంపోజర్ - ఉపయోగాలు

### కంపోస్ట్ తయారీలో

- పంట పొలాల్లో సేకరించిన చెత్త, పశువుల పేడ మిశ్రమంపై వేస్ట్ డికంపోజర్ ద్రావణాన్ని చల్లితే 20-30 రోజుల్లో కంపోస్టుగా తయారవుతుంది.

### చీడపీడల నివారణలో

- వేస్ట్ డికంపోజర్‌లోని సూక్ష్మజీవులు మొక్కలోని రోగనిరోధక శక్తిని పెంపొందించి, రోగ కారక క్రిములను తట్టుకునే విధంగా తయారు చేస్తుంది.
- సస్యరక్షణలో భాగంగా దీనిని అన్ని రకాల పంటలకు ఉపయోగించవచ్చు.
- మొదట భూమిలో వేస్ట్ డికంపోజర్ ద్రావణం కలిపి చీడపీడలను నాశనం చేయాలి.
- వ్యవసాయ మరియు ఉద్యాన పంటలపై చీడపీడల ఉధృతిని బట్టి 10 శాతం నుండి 100 శాతం వరకు వాడవచ్చు. వంగ, మిరప, టమాటా, పందిరి కూరగాయలు మొదలైన వాటిలో చీడ పీడల ఉనికిని బట్టి వేస్ట్ డికంపోజర్ ద్రావణాన్ని పిచికారీ చేయవచ్చు.